# బద్ర్ యుద్ధం గురించి దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రలోని చరిత్రాత్మక సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 22.09.2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ○ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి.

కొంత కాలము క్రితం బద్ర్ యుద్ధంలో దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సంఘటనల గురించి ప్రస్తావన జరుగుతుండెను. నేడు కూడ బద్ర్ యుద్ధంనకు సంబంధించిన కొన్ని సంఘటనలను ప్రస్తావింతును. ఇవి చరిత్రలో వ్రాయబడినవి. తెలుసుకొనుట కూడ ముఖ్యమే. ఇంతకు ముందు ఖుత్బాలలో ప్రస్తావించబడినట్లు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మూడు రోజుల వరకు బద్ర్ మైదానములోనే విడిది చేసిరి. మూడవ రోజు ఇక బయలు దేరుటకు సన్నద్ధం కావాలని ఆదేశించారు. బద్ర్ మైదానము నుండియే వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా (రజి), హజ్రత్ జైద్ బిన్ హారిస (రజి)లను బద్ర్ యుద్ధ విజయ శుభవార్తనందించుటకు మదీనాకు పంపిరి. అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు తిరుగు ప్రయాణం మొదలు పెట్టిరి.

విజయవంతమైన ఈ బృందములో 70 మంది మక్కా ఖురైష్‌లు ఖైదీలుగా వెంట ఉండిరి. చరిత్ర పుస్తకములలో ఇట్లు ప్రస్తావన గలదు. వీరిలోని ఇద్దరు ఖైదీలు నజ్ర్ బిన్ హారిస్, ఉఖ్బ బిన్ అబీ ముఐత్‌లను యుద్ధ నేరాల వలన మార్గ మధ్యలోనే హతమార్చబడెను. కాని ఈ విషయముతో చరిత్రకారులందరు ఏకీభవించలేదు. అల్లామా ఇబ్నె ఇస్‌హాఖ్ ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సఫ్రా ప్రాంతంనకు చేరుకున్నప్పుడు నజ్ర్ బిన్ హారిస్‌ను అలీ హతమార్చెను. వారి సోదరి తన సోదరుని మృతి గురించి కొన్ని పంక్తుల పద్యము వినిపించిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆ పద్యము గురించి తెలియగా వారు (స.అ.స.) చాలా ఏడ్చి, ఇట్లనిరి. ఈ పద్యము నజ్ర్ హత్య కాక ముందు నాకందించిచో నేను నజ్ర్‌ను క్షమించేవాడిని. కొందరు చరిత్రకారులు ఈ విషయమును ఖండిస్తారు. మరి కొందరు ఈ సంఘటననే ఖండిస్తారు. వాస్తవము అల్లాహ్‌కే తెలియును.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకములో ఇట్లు ప్రస్తావించిరి. కొందరు చరిత్రకారులు నాయకులలో ఉఖ్బ బిన్ ముఐత్ పేరును ప్రస్తావించి ఇట్లు వ్రాశారు. అతడు ఖైదీగా ఉండగా హత్య చేయబడెను. కాని ఇది వాస్తవము కాదు. హదీస్, చరిత్రలో ఎంతో స్పష్టంగా ఇట్లు గలదు. ఉఖ్బ బిన్ ముఐత్ రణ రంగములోనే హత్య చేయబడెను. మక్కా నాయకుల శవాలను

బొందపెట్టబడిన వారిలో అతడు కూడ ఉండెను. కాని నజ్ర్ బిన్ హారిస్ హతమగుట గురించి అధిక కథనముల ద్వారా తెలుస్తుంది. అతని హత్యకు గల కారణమేమనగా అమాయక ముస్లింలను మక్కాలో నేరుగా హత్య చేసినవారిలో ఇతడు కూడ ఉండెను. అనగా ఎవరైనా హత్య చేయబడినచో అతడు నజ్ర్ బిన్ హారిస్ మాత్రమే. ఇతడు ఖిసాస్ (శిక్ష)లో భాగంగా హత్య చేయబడెను.

బద్ర్ యుద్ధంలో అన్యారాధకుల పెద్ద పెద్ద నాయకులు 70 మంది హతమైరి. అలాగే 70 మంది బంధించబడిరి. సహీ బుఖారి (హదీస్ పుస్తకం)లో ఇట్లు గలదు. పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారి (స.అ.స.), అనుచరులు (రజి) బద్ర్ యుద్ధం రోజున 140 మందికి నష్టము కలిగించిరి. అనగా 70 మందిని బంధించి, 70 మందిని హతమార్చిరి.

గౌ॥ అనుచరులు ఖైదీలతో ఎంతో చక్కగా వ్యవహరించారు. తద్వారా వారిలోని కొందరు అదృష్టవంతులైన ఖైదీలు ఇస్లాం బోధనలు, అనుచరుల సద్గుణములతో ప్రభావితులై ముస్లింలుగా మారిరి. వారిలోని కొందరు పేర్లు ఇట్లు గలవు. అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్, ఉఖైల్ బిన్ అబీ తాలిబ్, నౌఫల్ బిన్ హారిస్, అబుల్ ఆస్ రబీ, అబూ ఉజైర్, ఖాలిద్ బిన్ హశ్శామ్, అబూ విదాఅ బిన్ సహ్మీ, అబ్దుల్లాహ్ బిన్ అబీ బిన్ ఖల్ఫ్ జమీ, వహబ్ బిన్ ఉమైర్ జమీ, సుహైల్ బిన్ అమర్ ఆమిరి. వీరందరు తమపై విధించబడిన నష్ట పరిహారము చెల్లించి ఇస్లాం స్వీకరించారు.

బద్ర్ యుద్ధంనకు రోమ్ ప్రభుత్వ విజయంతో సంబంధము గలదు. రోమ్ ప్రభుత్వ విజయము గురించియే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి గలదు. దీనికి బద్ర్ యుద్ధంతో కూడ సంబంధము గలదు. అందుకే ఇచట దానిని ప్రస్తావించుట కూడ సమంజసమగును. నబ్వీ 5వ సం॥ లో రోమ్ అధ్యాయము అవతరించెను. అందులో రోమ్ ప్రభుత్వ విజయం గురించి భవిష్యవాణి చేయబడెను. అల్లాహ్ తఆలా దాని ఆరంభ సూక్తులను అవతరింపచేసినప్పుడు హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) మక్కా పరిసరాలలో దాని సూక్తులను చదువుతు ప్రకటన చేయసాగిరి. అనగా

الٓمّٓ ۚ﴿۲﴾ غُلِبَتِ الرُّوۡمُ ۙ﴿۳﴾ فِیۡۤ اَدۡنَی الۡاَرۡضِ وَ ہُمۡ مِّنۡۢ بَعۡدِ غَلَبِہِمۡ سَیَغۡلِبُوۡنَ ۙ﴿۴﴾ فِیۡ بِضۡعِ سِنِیۡنَ

అనగా నేను అల్లాహ్‌ను సర్వజ్ఞుడను. రోమనులు సమీప స్థలములో ఓడిపోయిరి. వారు ఓడిపోయిన తరువాత మూడు నుండి తొమ్మిది సంవత్సరముల లోపు మరల గెలుతురు. సహీ బుఖారిలో ఇట్లు కథనము గలదు. పారసీకులు మరియు రోమనుల మధ్య యుద్ధం జరిగినప్పుడు ముస్లింలు రోమనుల విజయమును ఇష్టపడేవారు. ఎందుకనగా వారు గ్రంథమును విశ్వసించేవారు. ఇందుకు భిన్నంగా ఖురైష్ అవిశ్వాసులు పారసీకుల విజయమును ఆశించేవారు. ఎందుకనగా పారసీకులు సూర్య పూజారులు. ఈ విషయములో హజ్రత్ అబూబక్ర్ (రజి), అబూ జహల్ మధ్య షర్తు కుదిరెను. ఐదు సంవత్సరముల గడువు విధించుకొనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు సూచించిరి. అక్కడ బిజ్ఇ అనే పదము గలదు. బిజ్ఇ అనగా తొమ్మిది సం॥లు లేదా ఏడు సం॥లు అనబడుతాయి. కావున గడువును పెంచుకొనుము. అనంతరం వారు అలాగే చేశారు. దీని ప్రకారము రోమనులు విజయము సాధించిరి. అప్పుడు షరతులు పెట్టుకొనుట ధర్మబద్ధంగానే ఉండెనని షుబి తెలిపిరి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏ సంఘటనల గురించి భవిష్యవాణి చేశారో వాటిలో స్పష్టమైన, అద్భుతమైనది ఒకటి రోముల భవిష్యవాణి. అరబ్‌లోని రెండు వైపులలో పారసీకులు, రోమనుల ప్రభుత్వములుండెను. ఇరువురిలో చాలా కాలము నుండి యుద్ధం కొనసాగుతుండెను. నబ్వీ ఐదవ సంవత్సరం అనగా 614వ సం॥లో ఇరువురి మధ్య భీకర యుద్ధం సంభవించెను. రోమనుల ప్రభుత్వము

చెల్లా చెదురైపోయెను. ఆశించినదానికంటే విరుద్ధంగా యుద్ధ ఫలితము వెలువడెను. మీరు కూడ మాతో యుద్ధం చేసినచో మేమే విజయు సాధించేవారమని అవిశ్వాసులు ముస్లింలను ఎత్తిపోడిచిరి. అప్పుడు రోమనుల పరిస్థితి చాలా విచారకరంగా ఉండెను. ఖజానా ఖాళీగా ఉండెను. సైన్యము చెల్లా చెదురై పోయెను. దేశములో తిరుగుబాటు ఏర్పడెను. హర్‌ఖల్ విలాసవంతమైన జీవితము గడిపే, ప్రతిభాహీనుడైన చక్రవర్తిగా ఉండెను. రోమనులు పన్ను చెల్లించాలని, వెండి, బంగారం, పట్టు వస్త్రములు, వెయ్యి కన్య అమ్మాయిలను వారికి ఇవ్వాలని రోమనులపై అవమానకర షరతులు విధించబడెను. రోమనులు ఎంత బలహీనంగా ఉండిరనగా వారీ షరతులను అంగీకరించిరి. ఈరాన్ గర్విత చక్రవర్తి ఖుస్రూ ఇట్లనెను. నాకు ఇవన్ని ఏమి అవసరం లేదు. గొలుసులతో బంధించి హర్‌ఖల్‌ను నా ఆస్థానము క్రింద పడవేయవలెను. అతడు సూర్య దేవతకు తల వంచినచో శాంతి ఒప్పందము కుదుర్చుకొందును.

చరిత్రకారులు ఇట్లు వ్రాసిరి. రణ భూమి నుండి ఎంతో దూరములో ఎడారి, బంజరు భూమి, నిర్మానుష్య పర్వతము నుండి ఒక యువ రాజు శాంతి దూత రూపంలో ప్రత్యక్షమై ప్రపంచ సంఘటనలకు భిన్నంగా రోములు విజయం సాధిస్తారని భవిష్యవాణి చేసెను. చరిత్రకారులు ఇంకా ఇట్లు వ్రాసిరి. పరిస్థితులను చూసినచో ఈ భవిష్యవాణి నమ్మశక్యం కాని విధంగా, అసాధ్యముగా నుండెను. ఈ భవిష్యవాణి పూర్తి అయినచో కొన్ని ఒంటెలను సమర్పిస్తామని అవిశ్వాసులు షరతు విధించుకొనిరి. కనుక పరిస్థితులు ఎలా తారుమారైతాయో ముస్లింలు, అవిశ్వాసులు ఇప్పుడు నిరీక్షించసాగిరి. తుదకు కొన్ని సంవత్సరముల తర్వాత ఆశకు విరుద్ధంగా సంభవించెను.

రోమ్ క్షీణత చరిత్ర గురించి ప్రముఖ చరిత్రకారుడు ఎడ్వర్డ్ గబన్ హర్‌ఖల్ పరిస్థితిని తెలుపుతు ఇట్లు వ్రాసెను. రోమ్ చక్రవర్తి తన చివరి రోజులలో పసలేని శ్రోతగా మిగిలి పోయెను. హర్‌ఖల్ స్వభావములో ఈ తక్షణ విప్లవము, సంఘటనల పరంగా ఈ ఆశ్చర్యకర మార్పు, దీని కారణాలను వివరిస్తు రోమ్ చరిత్రలో రచయితలు చిత్ర విచిత్ర విషయములను వ్రాశారు. కాని గబన్ ఇట్లు వ్రాసెను. ఈ రక్తమోడుతున్న రణ రంగమునకు దూరంగా ఉన్న ఒక ప్రవక్తృత్వ హస్తము రోముల సహాయానికి సిద్ధమయ్యెనని వారికేమి తెలుసు. అదే ఈ విప్లవము, మార్పుకు అతి పెద్ద ఆధ్యాత్మిక కారణమై ఉండెను. ముస్తద్‌రక్, జామి తిర్మిజిలో ఇట్లు గలదు. స్వయంగా అతడే దీనిని కోట్ (నకలు) చేసెను. రోములు, పారసీకుల యుద్ధం ప్రారంభం కాగానే అన్యారాధకులు ఈరానీయుల పక్షమున చేరిరి. ఎందుకనగా వారు కూడ విగ్రహారాధకులుగా ఉండిరి. ముస్లింలు రోమనుల పక్షమున చేరిరి ఎందుకనగా వారు గ్రంథమును నమ్మేవారు. అకస్మాత్తుగా 621వ సం॥లో హర్‌ఖల్ రణ రంగ వీరునిగా మారెను. నిరక్షరాస్యులైన అరబ్ సందేశహరుని భవిష్యవాణి ఉన్నది ఉన్నట్లుగా పూర్తి అయినది. ముస్లింలు బదర్ యుద్ధంలో అవిశ్వాసులను ఓడించినప్పుడే రోమనులు ఈరానీయులను ఓడించిరి.

యవ్వన దశకు చేరుకొను కొందరు నవయువకులు ఇస్లాం నిజమైన ధర్మమని, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమే నిజమైన ప్రవక్త అని ఎలా తెలుస్తుందని నాకు లేఖలు వ్రాస్తుంటారు. ఇక్కడి వాతావరణము వారిపై ఈ ప్రభావము వేయడం మొదలు పెట్టినది. వీరికి ఇస్లాం సత్యముపై అనుమానం కలగడం మొదలైనది. ఇతరుల ప్రతిస్పందనలు, పవిత్ర ఖుర్‌ఆన్ భవిష్యవాణీలను ఇటువంటి యువకులు చూడవలెను. తల్లిదండ్రులు కూడ స్వయంగా పఠించవలెను, ఇవి ఇస్లాం సత్యమునకు ఎలా నిదర్శములో పిల్లలకు కూడ భవిష్యవాణీలను చూపించండి. తల్లిదండ్రులు కూడ, నవవయువకులు కూడ తమ జ్ఞానమును పెంచుకోవలసిన అవసరమున్నది. ప్రశ్నించడం మాత్రమే సరిపోదు. ప్రశ్నించదలచినచో

తాము స్వయంగా కూడ జ్ఞానము పొందండి. మన ఉప శాఖలు సైతం దీని గురించి బోధించవలెను.

చరిత్ర నుండి నిరూపితమగుతున్న విషయమేమనగా 609వ సం॥లో వారు (స.అ.స) అవతరించారు. 610వ సం॥ నుండి రోమనులు, పారసీకుల మధ్య కొద్ది పాటి దాడులు మొదలైనవి. 613వ సం॥లో యుద్ధం ప్రకటించబడెను. 614వ సం॥ నుండి రోమనుల ఓటమి ప్రారంభమయ్యెను. 616వ సం॥లో రోమనులు పూర్తిగా ఓడిపోయిరి. 622వ సం॥ నుండి రోమనులు మరల దాడిని ప్రారంభించిరి. 623వ సం॥ నుండి వారి సఫలము మొదలయ్యెను. 625వ సం॥లో వారికి పూర్తిగా విజయము లభించెను. ఈ భవిష్యవాణి విశిష్టత ఏమిటనగా ఓటమి మొదలైన కాలము నుండి విజయము మొదలైన కాలము వరకు లెక్కించినచో 9 సం॥లు అవుతున్నవి. ఓటమి ఫలితము నుండి విజయ ఆరంభము వరకు లెక్కించినా 9 సం॥లు అవుతున్నవి. ఈ విజయము తర్వాత హర్‌ఖల్ మరల గతం మాదిరిగా సోమరి, విలాసవంతమైన జీవిగా మారెను. కొన్ని సం॥ల వరకు దైవ హస్తము అతని మెదడు కు చైతన్యం అందించెనని, భవిష్యవాణి పూర్తి అయిన తర్వాత మరల విలాసము, నిర్లక్ష్య పరుపుపై పరుండబెట్టెనని అనిపిస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో ఈరానీ ప్రజలు అన్యారాధకులుగా ఉండిరి. రోమ్ ఖైసర్ (చక్రవర్తి) దైవ ఏకత్వంను విశ్వసించేవాడు. మసీహ్‌ను దైవ కుమారుడని విశ్వసించేవాడుకాదు. దీని గురించియే ఈ సూక్తి అవతరించినది. ఇంకా ఇట్లనిరి. ఇప్పుడు గమనించి చూడండి. ఇదెంతటి ఆశ్చర్యకర, అద్భుతమైన భవిష్యవాణి. ముస్లిములు శక్తిహీనంగా తమ బలహీన స్థితితో ప్రమాదములో ఉన్నప్పుడు, ఎలాంటి ఆయుధములు, శక్తి లేనప్పుడు ఈ భవిష్యవాణి చేయబడెను. ఈ వర్గము త్వరలోనే నామరూపాల్లేకుండా పోతుందని విద్యతిరేకులు చెప్తుండిరి. నిర్ణీత గడువు సైతం ఇందులో తెలుపబడెను. అనంతరం ఆ రోజు విశ్వాసులు కూడ ఆనందింతురని రెండవ భవిష్యవాణి చేయబడెను. అనగా ఏ రోజైతే పారసీకులపై రోమనులు విజయం సాధిస్తారో అదే రోజు ముస్లింలు కూడ సఫలీకృతులైతారని రెండు కోణములతో కూడిన భవిష్యవాణి చేయబడెను. అనంతరం ఈ భవిష్యవాణి చేయబడిన ఏ విధంగానే బదర్ రోజు ఇది పూర్తి అయినది. ఇటు రోమనులు విజయులు కాగా అటు ముస్లింలు విజయము సాధించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ ప్రస్తావన ఇంకా కొనుగును. మితగా విషయములు తర్వాత ప్రస్తావించబడును. ఇన్ షాఅల్లాహ్. హుజూరె అన్వర్ చివరిలో గౌ॥ ఫిరాస్ అలి అబ్దుల్ వాహిద్ ఇంగ్లాండ్ గారి మరణ వార్త తెలిపి, వారి సద్గుణములు, జమాఅత్ సేవలను ప్రస్తావించి, జుమా నమాజ్ తర్వాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని కూడ ప్రటకించిరి.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*